ప్రకాశం జిల్లా తేది:06.02.2022

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టంగుటూరు, చీమకుర్తి జంట హత్య కేసులు మరియు దోపిడీ వంటి సంక్లిష్ట మైన ఆరు కేసులను చేధించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ IPS గారి మార్గదర్శకత్వంలో సంక్లిష్ట కేసులను చేధించడంలో దూసుకుపోతున్న ప్రకాశం పోలీసులు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ IPS స్వీయ పర్యవేక్షణలో ఓ.ఎస్డి కె.చౌడేశ్వరి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జంట హత్యల దోపిడీలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న కరడుగట్టిన నేరస్థులు అరెస్టు చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు.

చేదించిన కేసు వివరములు:

*1.Crime No & Section of law: 267/2021 U/S 449, 392, 302 IPC of Tanguturu Police station.(A1,A2 involved)*

*2.Crime No & Section of law:131/2021 u/s 457,380 IPC( M.O Wall Hole and Shops from) of Tanguturu PS.(A1,A2 involved)*

*3.Crime No & Section of law: 209/2018 U/S 449, 302, 392 R/W 34 IPC of Chimakurty. (A1 involved)*

*4.Crime No & Section of law: 100/2017 U/S 394 IPC of Chimakurthy. (A1 involved)*

*5. Crime No & Section of law: 22/2017 U/S 394 IPC of Chimakurthy.(A1 involved)*

*6. Crime No & Section of law: 185/2021 U/S 380 IPC of Ongole Taluka PS. (A1,A2 involved)*

ముద్దాయిలు పేర్లు:- *A1)*అక్కల శివ కోటయ్య *S/o* కొండయ్య *38y*, పద్మశాలి, సాయి నగర్ కందుకూర్ టౌన్, *R/o* చీమకుర్తి విలేజ్. *A2)* కంకిపాటి నరేష్ *S/o* పిచ్చయ్య, *26y*, మాదిగ, దావాగూడూరు గ్రామం, జరుగుమల్లి మండలం.

రికవరీ చేసిన సొత్తు:

*1) Gold - 612 grms,( Intact gold recovery - 325 grms, Muthoot Finance - 180 grms gold, Manappuram Finance - 75 grms Gold, , Warangal gold shop - 32 grms.) 2) Silver - 2 kgs,3) Ford car, 4)* రెండు *Motor Cycle*లు., *5)*కత్తి, *6)*ఇనుప రాడ్డులు,*7)* సుత్తి, *8)*జాకీ, *9)*పెప్పర్ స్ప్రే. మొత్తం రికవరీ చేసిన సొత్తు విలువ సుమారు: *32,48,000/-*

ముద్దాయిల నేర చరిత్ర మరియు నేర విధానము:

ముద్దాయిలు గతంలో ప్రకాశం జిల్లాలో వివిధ పోలీస్స్టేషన్ల పరిధిలో *A1 siva Kotaiah 1) Cr.NO.72/17, 110/17,192/17, 153/17, 107/15,168/19 of* కందుకూరు *142/17 of Chimakurthy, A2 Cr.No.68/18 of Jarugumalli* కేసులు ఇంటి దొంగతనాలు మరియు దారి దోపిడీ కేసులలో జైలుకు వెళ్ళినారు. వీరిద్దరికి జైలులో పరిచయం ఏర్పడి విడుదల అయిన తరువాత కార్పెంటర్ గాను, ఆటోడ్రైవర్ గాను జీవిస్తూ, ముద్దాయిలకి ఉన్న అప్పులు కారణంగా మరియు చెడు అలవాటుపడి నేరాల చేస్తూ డబ్బులు సంపందిచుకోవాలని నిర్ణయించుకున్నారు. వీరు ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళలను వృద్ధులను, షాప్ లను, బంగారం ఎక్కువగా ఉన్న మహిళల ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని రెండు మూడు సార్లు రెక్కీ నిర్వహించి ఎవరూ లేని సమయములో కత్తులతో, ఇనుపరాడ్లతో దాడి చేసి అతిక్రూరంగా

గొంతులు క్రోసి చంపివేసి మహిళల ఒంటిపై ఉన్న విలువైన బంగారు ఆభరణాలు దోచుకువెళ్తారు. నేరాలను అతి తక్కువ సమయంలో ఎటువంటి క్లూస్ దొరకకుండా జాగ్రత్త పటుతూ త్వరితగతిన అక్కడి నుంచి పారిపోతారు.

ఛేదించిన కేసులు జరిగిన విధానం:

*1.Crime No & Section of law: 267/2021 U/S 449, 392, 302 IPC of Tanguturu Police station.* టంగుటూరు కేసులో ముద్దాయిలు నేరం చేయుటకు ముందుగా రెక్కి నిర్వహించి *03.12.21* రాత్రి *08.15* సమయంలో ముద్దాయిలు ఫిర్యాదు ఇంటి వద్దకు చేరుకొని, ఫిర్యాది ఇంటి డోర్లు కొట్టగా మృతురాలు జలదంకి వెంకట లేఖన ఫోన్ మాట్లాడుకుంటూ తలుపు తీయగా, ఒక్కసారిగా ముద్దాయి తనతో పాటు తెచ్చుకున్న పదునైన కత్తితో వెంటనే లేఖన యొక్క ఉదర భాగంలో, వీపు భాగంలో ఇష్టానుసారం కత్తితో పొడిచి తదుపరి గొంతు కోసినాడు. ఇంతలో లేఖన యొక్క తల్లి శ్రీదేవి అరుచుకుంటూ ఇంట్లో నుంచి వచ్చుచుండగా *A1* ముద్దాయి ఆమె మొహం మీద పెప్పర్ స్ప్రే కొట్టగా ఆమె కింద పడటంతో, *A2* శ్రీదేవి పై ఇష్టానుసారం కత్తితో చాలాసార్లు పొడిచి, తర్వాత గొంతు కోసి వారి ఒంటి మీద ఉన్న బంగారం తీసుకొని పారిపోయారు.

*Crime No & Section of law: 209/2018 U/S 449, 302, 392 R/W 34 IPC of Chimakurty*

చీమకుర్తి జంట హత్య కేసులో *A1* ముద్దాయి మృతుడు వెంకట సుబ్బారావు షాప్ వద్ద మూడు సార్లు రెక్కి చేసి మృతుడు ఇంటికి వెళ్తుండగా అతనిని ఫాలోఅయ్యి, మృతుడి ఇంటిలోకి వెళ్ళగా ముద్దాయి ఇంటి ప్రహరీ గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి ఇంటి తలుపులు తట్టగా మృతుడు సుబ్బారావు తలుపు తీయగానే ముద్దాయి తనతో తెచ్చుకున్న ఐరన్ రాడ్ తో కిరాతకంగా తల మీదుగా కొట్టిగా, మృతుని కేకలు విని అతని భార్య రాజ్యలక్ష్మి రాగా ఆమె మీద కూడా దాడి చేసి తల మీద ఐరన్ రాడ్ తో దారుణంగా కొట్టి వారిని హతమార్చి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని అక్కడి నుండి పారిపోయాడు.
*A1* ముద్దాయి చీమకుర్తి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న బట్టల షాప్ కు వచ్చి టీషర్ట్ చూపించమని అడిగగా భాదితురాలు షర్టు కోసం షాప్ యొక్క రెండవ రూమ్ కి వెళ్లగా ముద్దాయి ఆమెను అనుసరిస్తూ వెళ్లి అకస్మాత్తుగా ఆమె తలపైన మారణాయుధంతో మూడుసార్లు కొట్టి ఆమె వద్ద ఉన్న బంగారు వస్తువులను దోచుకుని ముద్దాయి పారిపోయాడు.

ఈ కేసులను ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పి గారు నేర స్థలమునకు క్షుణ్ణంగా పరిశీలించి, ఆ చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసి, తన స్వీయ పర్యవేక్షణలో *OSD* కె.చౌడేశ్వరి గారి ఆధ్వర్యంలో సమర్థవంతమైన మరియు నేరాల కనుకోనుటలో నైపుణ్యం వున్న అధికారులు మరియు సిబ్బందితో సిట్ ను నాలుగు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటుచేసి, నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ సాంప్రదాయ నేర పద్ధతులు మరియు గతంలో జిల్లాలో జరిగిన ఈ తరహా నేరాలకు పాల్పడిన నేరస్తుల నేర విధానం గురించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను చాకచక్యంగా ఒంగోలు డిఎస్పీ యు. నాగరాజు గారు తన సిబ్బంది తో తేది:*06.02.2022* టంగుటూరు యస్ జంక్షన్ వద్ద అరెస్ట్ చేయటం జరిగింది.

అభినందనలు: ఈ కేసుల నిందితులను పట్టుకోనుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన *OSD* కె. చౌడేశ్వరి గారు, ఒంగోలు *DSP* య. నాగరాజు, సింగరాయ కొండ *CI* యం. లక్ష్మణ్, *CCS* ఇన్స్పెక్టర్ యం.మురళీకృష్ణ, ఒంగోలు రూరల్ *CI* ఆర్. రాంబాబు, ఇంకొల్లు *CI* పి. సుబ్బారావు, ఎస్సైలు నాయబ్ రసూల్, కమలాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, ఖాదర్ భాషా, సంపత్ కుమార్, అజయ్ కుమార్, సురేష్, విశ్వనాద్, సిబ్బంది *ASI* బాల ఆంజనేయులు, *PCs* బ్రాహ్మయ్య, రాంబాబు, రతన్ రాజు, కృష్ణ, వేణు, రఘు, జనార్ధన్, సురేష్ బాబు, అవినాష్ అంజిబాబు హోం గార్డ్ అనిల్ కుమార్ క్లూస్ టీంను జిల్లా ఎస్పీగారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసినారు.






POLICE

